మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

శనివారం
8 నవంబర్ 2025

పేజీలు : 6

@mvaartanews

www.mivaartanews.com


# రోడ్లు పై గుంతలకు మరమ్మత్తులు వెంటనే చేయాలి.

- రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి.
- బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**కరకగూడెం నవంబర్ 07 మీ వార్త ప్రతినిధి:**

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కొండంత దూరందని,ప్రజలతో చెలగాటం ఆడుతున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల సోమయ్య అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే శ్రీ రేగా కాంతారావు ఆదేశాల మేరకు కరకగూడెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిజిటల్ క్యాంపెనింగ్ కార్యక్రమంలో భాగంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన,ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య రావుల సోమయ్య మాట్లాడుతూ.. .బయ్యారం(కరకగూడెం)-తాడ్వాయి ప్రధాన రహదారిపై



గుంతలు ఏర్పడి ప్రమాదాలకు దారి తీస్తుందని,రోడ్లు మరమ్మత్తులు చేయకుంటే ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని ఆక్షేపించారు.జిల్లా మంత్రులు వెంటనే స్పందించి డిఎంఎఫ్ టి,సిఎస్ఆర్ నిధుల నుండి రోడ్ల పై ఏర్పడిన గుంతలను మరమ్మత్తులు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేశారు.రోడ్ల మరమ్మత్తులు చేయకుంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తానని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కొమరం రాంబాబు,అక్కిరెడ్డి వెంకటరెడ్డి, రేగా సత్యనారాయణ,బైరిశెట్టి చిరంజీవి,పోగు వెంకటేశ్వర్లు, బుడగం రాము,గుడ్ల రంజిత్,అత్తె సత్యనారాయణ, నిట్టా ఏడుకొండలు ,మాజీ సర్పంచులు ఊకె రామనాథం, పాయం నరసింహారావు, కొమరం విశ్వనాథం, కొమరం శ్రీను, భూక్య అర్జున్ ,గొగ్గల నారాయణ, నిట్టా ఏడుకొండలు, పోగు ఎల్లగౌడ్, పఠాన్ యాకుబ్ ఖాన్ ,ఈసం సమ్మయ్య,పులి శ్రీధర్,గుమ్మడివెల్లి ప్రసాద్, ఓర్సు భాస్కర్, యలగొండ శ్రీను,తోలెం రామారావు,మలకం వెంకటేశ్వర్లు,గుర్రం లాలు,సోషల్ మీడియా మండల అధ్యక్షులు సిద్ధి సునీల్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## జాతీయ గేయానికి 150 ఏళ్లు సందర్భంగా చిన్న ముసలేరు ఎంపీపీ ఎస్ పాఠశాలలో వేడుకలు.

**చర్ల నవంబర్ 07 మీ వార్త ప్రతినిధి:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చిన్న ముసలేరు గ్రామంలో ఎంపీపీ ఎస్ పాఠశాల యందు వందేమాతర గీతం కార్యక్రమం నిర్వహించడమైనది ఈ యొక్క కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ..వందేమాతర గీతం వాడుకలోకి ప్రాచుర్యంలోకి వచ్చి 150 సంవత్సరాలు అయిన సందర్భం గా ఉన్నతాధికారుల ఆదేశం ల మేరకు ప్రతి పాఠశాలలో విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించటానికి ఈ గీతం ను ఆలపించుట దాని అర్థం గ్రహించి ప్రతి ఒక్కరు సమాజాభివృద్ధికి, స్వంతం గా క్రమ శిక్షణ తో అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ కే. రజని కే చందర్లక పాల్గొన్నారు..

# తుమ్మల యుగంధర్ మానవతా హస్తం

- ముంపు బాధిత విద్యార్థులకు అండగా,ఆపద్బాంధవుడిగా నిలిచిన నేత
- నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ, చిన్నారులతో సహపంక్తి భోజనం

**ఖమ్మం నవంబర్ 07 మీ వార్త స్టాఫర్ :** జలగం నగర్ ఇటీవల అకాల వర్షాల ప్రభావంతో జలగం నగర్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ముంపునకు గురై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భవనం నీటిలో మునిగిపోవడంతో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి స్కూల్‌ను సురక్షిత ప్రాంతానికి మార్చమని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి పాఠశాలను అరెంపులలోని మహమ్మదీయ కాలేజీ వద్దకు తరలించారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తక్షణ చర్యలు తీసుకోవడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, స్థానికుల మన్ననలు పొందింది. ఆ సందర్భంలో పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదల అవసరాన్ని కూడా గుర్తించారు. ఆ అవసరాన్ని తీర్చడానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ ముందుకు వచారు . తుమ్మల యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం డాక్టర్ తుమ్మల యుగంధర్ వరదల కారణంగా నష్టపోయిన విద్యార్థుల కోసం తన సొంత ఖర్చుతో నోట్ బుక్స్ అందజేశారు. ఆప్యాయతకు కృతజ్ఞతగా పాఠశాల యాజమాన్యం యుగంధర్ ని పాఠశాలకు ఆహ్వానించింది. శుక్రవారం పాఠశాలకు వెళ్లి విద్యార్థులను స్వయంగా పలకరించారు. తుమ్మల యువసేన తరఫున 250 స్కూల్ బ్యాగ్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఒక్కొక్కరితో మాట్లాడి వారి పరిస్థితిని





తెలుసుకున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యా ప్రమాణాల పెంపుకు సూచనలు చేశారు. పాఠశాల వాతావరణంలో ఉత్సాహం నింపుతూ యుగంధర్ మాటలు పిల్లల్లో కొత్త ఆశను నింపాయి. సేవే ధర్మమని ఆయన ప్రవర్తనతో చూపించారు. మాటల్లో కాదు, మానవత్వంలో మమకారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన యుగంధర్ పిల్లలకు మానవత్వ పాఠం నేర్పారు. భోజన సమయంలో పిల్లలతో ముచ్చటిస్తూ వారి కలలను తెలుసుకున్నారు. మీరు బాగా చదివి మంచి స్థాయిలో నిలవాలని ప్రోత్సాహపరిచారు. సాన్నిహిత్యం చూసి పిల్లలు ఆనందంతో కళకళలాడారు. ఉపాధ్యాయులు, యాజమాన్యం వినమ్రతను ప్రశంసించారు. స్థానికులు కూడా సానుభూతి దృష్టిని కొనియాడారు. పిల్లల భవిష్యత్తు కోసం అవసరమైన వసతులు కల్పిస్తామని యుగంధర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భం పాఠశాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందనే అభిప్రాయం వ్యక్తమైంది. చదువు మీకు ఆయుధం %-% భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని, విద్యార్థులతో మాట్లాడుతూ మీకు ఏం కావాలన్నా, నా సహాయం మీతో ఉంటుందని భరోసా ఇచ్చారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం తేవాలి” అని పిలుపునిచ్చారు. ఆయన మాటలు విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపాయి. విద్యే మన జీవితానికి పునాది, మీరు చదువులో రాణించాలి అని సూచించారు. పాఠశాల యాజమాన్యం ఆయన సహాయానికి కృతజ్ఞతలు తెలిపింది. స్థానిక ప్రజలు కూడా ఆయన సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. యుగంధర్ సందర్శన విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించింది. పాఠశాలలో ఆనంద వాతావరణంలో నెలకొన్నది..

## స్టేట్ కళా ఉస్తవ్ 2025 సత్త చాటినా గిన్నారపు సేవిత శ్రీ వైష్ణవి

- స్టేట్ లెవల్ సింగింగ్ కాంపిటీషన్ లో రెండవ స్థానం కైవశం చేసుకున్న శ్రీ వైష్ణవి
- స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ నవీన్ నికోలస్,రాధ రెడ్డి చేతుల మీదుగా మేమోటం, సర్టిఫికెట్ అందుకున్న శ్రీ వైష్ణవి

**కొత్తగూడెం నవంబర్ 07 మీ వార్త ఆర్ సి**



:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక పాల్వంచ నవభారత్ స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని గిన్నారపు సేవిత శ్రీ వైష్ణవి స్టేట్ కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో ద్వితీయ స్థానం కైవశం చేసుకుంది, గత నెలలో కొత్తగూడెం క్లబ్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో మొదటి స్థానం కైవశం చేసుకొని, స్టేట్ కళా ఉస్తవ్ కి సెలెక్ట్ అయ్యింది, నిన్న హైదరాబాద్ వేదికగా రాజేంద్రనగర్ లో జరిగిన కళా ఉస్తవ్ సింగింగ్ కాంపిటీషన్ లో సేవిత శ్రీ వైష్ణవి ద్వితీయ స్థానం గెలుచుకొని అందరి ప్రశంశలు అందుకొని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ నవీన్ నికోలస్ రాధ రెడ్డి చేతులమీదుగా మేమోటం సర్టిఫికెట్ అందుకున్నరు, ఇట్టి కార్యక్రమములో తల్లితండ్రులు గిన్నారపు నాగేందర్,అంబికా మాట్లాడుతూ వైష్ణవి స్టేట్ లెవల్ లో ద్వితీయ స్థానం సంపాదించుకోవడం చాలా సంతోషంగా ఉంది, మా అమ్మాయి సింగింగ్ లో మాత్రమే కాదు చదువు లో కూడా ఎప్పుడూ ఫస్ట్ ర్యాంక్ వస్తుంది, రాబోవు రోజుల్లో అన్ని రంగాల్లో అత్యుత్తమ స్థానం సంపాదించుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు, నవభారత్ స్కూల్ యాజమాన్యం ప్రశంలు తెలిపి అభినందించారు, వైష్ణవి ఈ ఘనత సాధించడం చాలా గర్వకారణం విద్యార్థిని విద్యార్థులకు వైష్ణవి స్ఫూతిగా నిలిచిందని రాబోవురోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు..

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందండి-నవీన్ యాదవ్ కు ఓటేయండి

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల




**ఖమ్మం నవంబర్ 07 మీ వార్త స్టాఫర్ :**

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొంది,జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికై నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు ఎంఐఎం,కాంగ్రెస్ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. ఈనెల 11వ తేదీన జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వి నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బోరబండ డివిజన్లో కాంగ్రెస్,మజ్లిష్ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఓటర్లతో కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అనేక ప్రజా సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకే అని ఆయనను జూబ్లీహిల్స్ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొత్వాల ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు,పాల్వంచ, సుజాతనగర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి రాజశేఖర్,రిటైర్డ్ ఏడీఈ వై వెంకటేశ్వరరావు,కాపా శ్రీనివాసరావు,చీమట నాగేశ్వరరావు,ఎస్.కె ఆబీద్ హైదరాబాద్ మజ్లిష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రచారం చేస్తున్న ఆకునూరి సుప్రియ

- నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ఆకునూరి సుప్రియ ప్రచారం

**కొత్తగూడెం నవంబర్ 07 మీ వార్త ఆర్ సి:**

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోటి సాధ్యమని గతంలో పదేండ్ల పరిపాలించిన బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ ప్రాంతానికి ప్రజలకు చేసింది ఏమీ లేదని, తన కుటుంబ నేపధ్యమే బాగుపడే తప్ప ప్రజలు ఏమాత్రం బాగుపడలేదని ఈ తెలంగాణలో 1200 మంది బిడ్డల అమరత్వ నుండి సాధించుకున్న తెలంగాణ అమరుల ఆత్మఘోషలు ఆర్తనాదాలు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయని నిజమైన తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్తోటే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకురాలు ఆకునూరు సుప్రియ అన్నారు, హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతంలో జరగనున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు ఆకునూరి సుప్రియ అభ్యర్థితో పాటుగా ప్రచారంలో తనదైన శైలిలో ఓటర్లను తన ప్రసంగంతో ఆకట్టుకుంటున్నారు, ఎన్నికల ప్రచారంలో ఆకునూరు సుప్రియ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఘన చరిత్ర ఉన్నదని ఎందరో వీరుల త్యాగ ఫలితమే కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత కర్తవ్యం తెలంగాణ ప్రాంత ప్రజలపై ఉన్నదని ఈ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవుల గెలిపించి రేవంత్ రెడ్డి సుపరిపాలన ముందుకు తీసుకుపోయేందుకు గిఫ్ట్ గా ఇవ్వాలని సుప్రియ అన్నారు, ఉన్నత విద్యావంతురాలైన సుప్రియ తన తండ్రి ఆకునూరి కనకరాజు బొగ్గు గని కార్మిక నాయకుడిగా రాష్ట్రవ్యాప్తంగా కార్మిక వర్గానికి పరిచయం ఉన్న వ్యక్తిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా



కొనసాగుతూ, తన కూతురు ఆకునూరి సుప్రియ రాజకీయ వారసురాలుగా దూసుకెల్లడం అభినందనీయం, సమాజంలో జరుగుతున్న అనేక రకమైన రుగ్మతులను రూపుమాపేందుకు ఆకునూరు సుప్రియ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం రాజకీయరంగంలో తనదైన శైలిలో సేవలు అందిస్తూ, ప్రస్తుతం హైదరాబాదులో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం కోసం ప్రచారం కొనసాగిస్తున్నారు, రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు జూబ్లీహిల్స్ పలు ప్రాంతాలలోఈఉప ఎన్నికలో ప్రచారం కొనసాగిస్తున్నారు, యువజన కాంగ్రెస్ నాయకురాలు ఆకునూరి సుప్రియ సంయుక్త, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి సుల్తాన్ నగర్, ఎర్రగడ్డ డివిజన్ లో ప్రచారం చేయడం జరిగింది..

## శ్రీ వాణి విద్యానికేతన్ స్కూల్ నందు150వ

- మహోజ్వాల మంత్రం వందేమాతరం గేయం.
- నూప రమేష్

**చర్ల నవంబర్ 07 మీ వార్త ప్రతినిధి:**



మన భారత దేశ జాతీయ గీతం 1875 నవంబర్ 07 న బకించంద్ర చటర్జి రాశారు. నేటికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఈరోజు ఉదయం 10 గంటలకు గీత ఆలాపన చేయాలని మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చర్ల మండల భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయం లో స్థానిక శ్రీ వాణి విద్యానికేతన్ స్కూల్ నందు వందేమాతర గేయాన్ని ఆలపించడం జరిగినది. స్వతంత్ర ఉద్యమ సమయంలో భారతీయులను ఏకతాటిపైకి తేవటమే కాకుండా ఇప్పటికీ అదే స్ఫూర్తిని రగిలిస్తున్నది వందేమాతర గీతం. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు స్వతంత్ర ఉద్యమానికి ప్రేరణ గా నిలిచినది వందేమాతర గీతం. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ బాబా ఫహీం. జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ. మండల కార్యదర్శి శ్రీనివాస చారి. మండల కార్యవర్గ సభ్యులు బందా మధు. చింతూరి. విశ్వనాథ్. సంద్రుగొండ వెంకటేశ్వర్లు మచ్చా వెంకటేశ్వర్లు.చింతూరి. మోహనరావు. తదితరులు పాల్గొన్నారు..

## త్రాసు పాము కరిచిన వ్యక్తికి అస్వస్థత.

**అశ్వరావుపేట 07 మీ వార్త ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం పంచాయతీ మద్యగుంపు గ్రామానికి చెందిన మామిడి రాజారెడ్డి 45 సం. అనే వ్యక్తి ఓ రైతు పొలంలో కూలీ పనికి వెళ్లగా త్రాసు పాము కాటు వేయడంతో దగ్గరలో ఉన్న అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆతని పరిస్థితి నిలకడగా ఉంది.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "వందే మాతరం"



**ఖమ్మం నవంబర్ 07 మీ వార్త స్టాఫర్ :** ఖమ్మం జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా "వందే మాతరం" జాతీయ గేయాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్, అన్ని పోలీస్ స్టేషన్లలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయని పోలీస్ అధికారులు తెలిపారు..

## సామూహిక వందేమాతరం గీతాలాపన లో పాల్గొన్న ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శ్రీజ





**ఖమ్మం నవంబర్ 07 మీ వార్త స్టాఫర్ :** ఖమ్మం శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ ఈ భావనను మనసులో నిలుపుకోవాలని తెలిపారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లంకల దీపక్ ని భారీ మెజారిటీ తో గెల్పించండి.
## - పాగర్తి సుధాకర్







**నేలకొండపల్లి నవంబర్ 07 మీ వార్త ఆర్ సి:**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీజేపీ పార్టీ అభ్యర్థి శ్రీ లంకల దీపక్ గారికి మద్దతుగా ఇవాళ యూసఫ్ గూడలో ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం, నేలకొండపల్లి బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ఈ నెల 11 వ తారీఖున జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలవబోతున్నారని అన్నారు, ప్రచారం లో భాగంగా పార్టీ శ్రేణులతో కలసి యూసుఫ్ గూడ లో స్థానిక లాండ్రి షాపు లో బట్టలకు ఇస్త్రీ చేసి ఓట్లను అభ్యర్థించడం జరిగింది, జూబ్లీహిల్స్ నియోజవర్గం అభివృద్ధిలో, ప్రజల స్థితిగతుల్లో ఎలాంటి మార్పు రాలేదని ప్రజలు లంకల దీపక్ రెడ్డి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.. ఇప్పటివరకు జూబ్లీహిల్స్‌లో బీజేపీకి అవకాశం రాలేదని.. ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండే పార్టీ అభ్యర్థి శ్రీ లంకల దీపక్ గారిని గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమం లో ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## వందేమాతరం మన జాతీయగీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయినందున స్థానిక గౌతమి హై స్కూల్ నందు ఎస్ఐ పి.సంతోష్ సిబ్బందితో





**నేలకొండపల్లి నవంబర్ 07 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పోలీస్ స్టేషన్లో సిబ్బందితోపాటు ఎస్ఐ పి. సంతోష్ వందేమాతరం మన జాతీయ గీతం రక్షించి 150 సంవత్సరాలు పూర్తయినందున స్థానిక గౌతమి స్కూల్ నందు ఎస్సై పి సంతోష్ గేయం విద్యార్థిలతో పాడి స్వతంత్ర ఉద్యమంలో స్ఫూర్తి నింపిన జాతీయ గేయం గొప్పతనం గురించి విద్యార్థులకు తెలిపి, ఈ సమాజంలో సైబర్ క్రైమ్ పై, యాంటీ డ్రక్స్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు..

# మోంథా తుపాన్ ప్రభావం తో దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు

**నేలకొండపల్లి నవంబర్ 07 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండలం లో ఇటీవల వచ్చిన మోంథా తుపాను కారణంగా రైతులు పండించిన వరి పంట పడిపోయి పూర్తిగా దెబ్బతిన్నది.దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల తో రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి సూచనలతో దెబ్బతిన్న పంట నష్టం అంచనా కోసం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన



మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి వర్యులు

పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతులను అన్ని విధాలుగా అదుకుంటారన్నారు.పంట దెబ్బతిన్న రైతులు ఎవరూ అధైర్య పడవద్దని వారికి భరోసా ఇచ్చారు.వ్యవసాయ శాఖ అధికారులు దెబ్బతిన్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేస్తున్నారని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని వారికి అన్ని రకాలుగా న్యాయం చేస్తుందని ఆయన చెప్పారు.వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన సమయంలో రైతులు వారి పాస్ బుక్ వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు..

## భయాన్ని పోగొట్టే లక్ష్యాల దిశగా!

- వ్యక్తిత్వ శిక్షణా తరగతుల్లో మానవ విలువలతో స్ఫూర్తి నింపిన ఉపన్యాసాలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం నవంబర్ 07 మీ వార్త స్టాఫర్ :** ఖమ్మం ఏపీజే అబ్దుల్ కలాం సిద్ధాంతాలు, విలువలు, స్వప్నాలు ప్రేరణగా... ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం దానవాయిగూడెంలోని బాలికల గురుకులంలో వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒక వ్యక్తి ఎదిగితేనే ఒక కుటుంబం ఎదుగుతుంది%ా% కుటుంబం ఎదిగితేనే సమాజం, దేశం ఎదుగుతుంది. అని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పిల్లల్లో ఉన్న భయం, సందేహాలను తొలగించి, స్పష్టమైన లక్ష్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం అనే మూడు మంత్రములు జీవిత విజయానికి పునాది అని సూచించారు. కష్టాలు వచ్చినప్పుడల్లా తలవంచి వెనక్కి తగ్గడం కాకుండా, మేల్కొని ముందుకు సాగాలని ప్రేరణనిచ్చారు. కర్తవ్యబాధ్యత, క్రమశిక్షణ, తల్లిదండ్రుల ప్రేమ-త్యాగాల గొప్పతనం పై తీసుకున్న పలువురు వక్తల ఉపన్యాసాలు విద్యార్థినిలను కదిలించాయి. కొంతమంది విద్యార్థినిలు తమ తల్లిదండ్రుల గురించి మాట్లాడేటప్పుడు భావోద్వేగానికి లోనయ్యారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ దుర్గ, అధ్యాపక బృందం, డైరెక్టర్లు దాసరి రంజిత్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## నోటీసులు అందజేస్తున్న మార్కెట్ అధికారులు.

- అనుమతులు లేకుండా పత్తి వ్యాపారం చేసే వారిపై చర్యలు.
- ఐదుగురు వద్ద నుండి 8000 మార్కెట్ ఫీజు వసూలు

కాటాలు స్వాధీనం.





**కారేపల్లి నవంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** మండల కేంద్రమైన కారేపల్లి లో అనుమతి లేకుండాపత్తి కొనుగోలు చేస్తున్న వ్యాపారులకు ఇల్లెందు మార్కెటింగ్ శాఖ గ్రేడ్ 3 కార్యదర్శి నరేష్ కుమార్ శుక్రవారం నోటీసులు అందజేశారు అనంతరం వారి వద్ద ఉన్న తూకం కాంటాలను స్వాధీన పరుచుకొని ఐదుగురు వద్ద నుండి 8000 రూపాయలు మార్కెట్ ఫీజు వసూలు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా పత్తి కొనుగోలు చేయొద్దని, ఇప్పటికే వ్యాపారం చేస్తున్న వారు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే వ్యాపారం చేస్తున్నవారు తప్పనిసరిగా లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అనుమతులు లేకుండా పత్తి వ్యాపారాలు చేయడం చట్టవిరుద్ధం మరియు శిక్షార్హమైన నేరం. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నుంచి లైసెన్స్ లేకుండా పత్తి కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరం. అనుమతులు లేకుండా పత్తి కొనుగోలు చేస్తే, వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు నోటీసులు జారీ చేస్తారన్నారు.పత్తి వ్యాపారం చేయాలంటేవ్యవసాయ మార్కెటింగ్ శాఖ నుండి తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని తెలిపారు.అనుమతులు లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్న వ్యాపారులకు అధికారులు నోటీసులు ఇచ్చి వారి వ్యాపారాన్ని అడ్డుకుంటారని పేర్కొన్నారు. అనుమతులు లేని దళారులద్వారా పత్తి వ్యాపారం చేయడం వలన రైతులు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పత్తిని అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది రంజిత్, మధు, రమేష్, కళ్యాణ్ పాల్గొన్నారు..

## ఫీజు రియంబర్స్మెంట్ కోసం స్కాలర్షిప్ ల కోసం విద్యాసంస్థల బంద్

- ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ప్రభుత్వ కాగితాల దగ్ధం చేసిన పిడిఎస్ యు





**కొత్తగూడెం నవంబర్ 07 మీ వార్త ఆర్ సి:**తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు రంగా విద్యాసంస్థలలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్,స్కాలర్ షిప్ లు ఇవ్వాలని కోరుతూ గత 3 రోజులుగా ప్రవేట్ విద్యా సంస్థలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నిర్వస్తున్నాయి. ఈ విద్యా సంస్థల బంద్కు మద్దతుగా ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ప్రభుత్వ జీవో కాగితాలను దద్దం చేసింది, అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ ప్రణయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8500 కోట్ల రూపాయలు విద్యార్థుల స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని దీనివలన అనేకమంది విద్యార్థులు విద్యను పూర్తి చేసి సర్టిఫికెట్లు ఇవ్వకుండా పైసలు కెల్లకుండా మిగిలిపోయారని ఈ ఫీజు రీయింబర్స్మెంట్ అనేది విద్యార్థుల మీద ప్రధానంగా ప్రభావం చూపిస్తుందని తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని విద్యాసంస్థల తోటి విద్యాసంస్థల తోటి ప్రభుత్వాలు చర్చలు జరిపి సమస్యని పరిష్కరించుకోవాలని లేనియెడల పిడిఎఫ్ ఆధ్వర్యంలో పోవాల్సి వస్తుందని ప్రకటించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సాగర్ సురేందర్ జీవన్ వర్షిత్ వరుణ్ రాము రంజిత్ తదితరులు పాల్గొన్నారు..

## కార్మిక పోరాటాలకు పదును పెడతా"

- సీఐటీయూ మండల కన్వీనర్ గా మల్లూరు ఎన్నిక"

**సత్తుపల్లి నవంబర్ 07 మీ వార్త ఆర్ సి:**



గురువారం ఖమ్మం జిల్లా వేంసూరు మండల కేంద్రంలోని ఎర్ర రామయ్య భవన ప్రాంగణంలో సీఐటీయూ మండల 08 వ మహాసభ జరిగిన విషయం పాఠకులకు విదితమే.అనంతరం మండల నూతన కన్వీనింగ్ కమిటీను 19 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు శుక్రవారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు.నూతన కన్వీనర్ గా తిరిగి మల్లూరు చంద్రశేఖర్,కో కన్వీనర్లుగా షేక్ ఇబ్రహీం,వరకా సుశీల లను ఎన్నుకున్నారు.కన్వీనింగ్ కమిటి సభ్యులుగా జీవమ్మ, స్వాతి,శేషయ్య,పద్మ,బిట్ర మధుసూదన్ రావు,కొంగల పుల్లమ్మ,పింగళి కృష్ణవేణి,షేక్ గౌసుద్దీన్,డంకర శ్రీను, సాధు శరత్ బాబు,బొందల యాకోబు,పరసా అప్పారావు,సుగుణరావు,బింగి వేణు,షేక్ భాజీ,కిస్టా కొండయ్య లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన కన్వీనర్ మల్లూరు మాట్లాడుతూ సమస్యలతో సతమతమవుతున్న కార్మికులకు అండగా ఉంటూ కార్మిక పోరాటాలకు కమిటీ సహకారంతో పదును పెడతానని సీఐటీయూ ఖ్యాతిని పెంపొందిస్తానని తెలిపారు..

## వందేమాతరాన్ని ఆలపిస్తున్న విద్యార్థులు.

- మండల వ్యాప్తంగా వందేమాతర వేడుకలు.
- జూనియర్ కాలేజీ విద్యార్థులచే ర్యాలీ.






**కారేపల్లి నవంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సింగరేణి మండల వ్యాప్తంగా శుక్రవారం వందేమాతర గీతాన్ని ఆలపించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ర్యాలీగా నిర్వహించి వందేమాతర గీతం ఆలాపన చేశారు మండల పరిధిలోని సూర్య తండా ప్రాథమిక పాఠశాల రావోజి తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ పర్యవేక్షణలో గ్రామసభ నిర్వహించి వందేమాతర గేయం 150 వసంతాలు పూర్తి అయినందున, వందేమాతర గేయాన్ని ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి ఎన్ ఎస్ ఎస్ పి ఓ సుధారాణి కొండపల్లి శేషు ప్రసాద్ సూర్య తండా పంచాయతీ కార్యదర్శి భార్గవి గ్రామస్థాయి అధికారులు, ఎ యన్ ఎం చంద్రకళ, ఆశ నరసమ్మ, అంగన్వాడి టీచర్లు, సరోజినీ కృష్ణవేణి బిందు శ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, మేటి నాగేశ్వరరావు, మల్టీ పర్పస్ సిబ్బంది, శ్రీను రాజు. తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు.



**కారేపల్లి నవంబర్ 07 మీ వార్త ప్రతినిధి:**

సింగరేణి మండలం గిద్దె వారిగూడెంకు చెందిన సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్ భార్య దేగల ధనలక్ష్మికి మంజూరైన ఇందిరమ్మ ఇంటికి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ముగ్గు పోసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయబడతాయని, ఈ విషయంలో ఎవరు అధైర్యపడవద్దన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజులతో పాటు, నాయకులు పెద్ద బోయిన ఉమాశంకర్, మండల మహిళా అధ్యక్షురాలు వీసాల ఛాయాదేవి వెంకటేశ్వర్లు, ఎండి హనీఫ్, దేగల వెంకన్న, బుజ్జి బాబు,గోసి వెంకట కృష్ణ, సీటు మల్లేష్, తెల్లగర్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు..

## బీసీ నేతల ముందస్తు అరెస్టు

**కరీంనగర్ :** గవర్నర్ పర్యటన సందర్భంగా బీసీ సంఘాల ప్రతినిధులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు గవర్నర్ ఆమోదం చేయాలని బీసీ సంఘాల డిమాండ్ చేస్తున్నాయి. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల కోసం ప్రైవేట్ కళాశాల బంద్ కు సంఘీభావంగా విద్యార్థులు నిరసన తెలిపే అవకాశం వుందని సమాచారం.

# పత్తిని అమ్ముకునేదెలా దిక్కు లేని స్థితిలో రైతన్న



**పాలేరు నవంబర్ 07 మీ వార్త ఆర్ సి:** మద్దతు ధర రూ.8,110 హుళక్కే.తేమ నిబంధనలతో ధరల్లో కోత 8% లోపు ఉంటే మద్దతు ధర.ఆపై ప్రతి పాయింటుకు రూ.81 కోత.12% మించి ఉంటే కొనుగోళ్లకు నో చెప్పుతున్నారు,చాలాచోట్ల 15–30% దాకా తేమ కొనుగోళ్లపై పరిమితి. ఎకరాకు 7 క్వింటాళ్లే. ప్రైవేటులో రైతుల అమ్మకం ఎల్–1, ఎల్–2, ఎల్–3 నిబంధన ఎత్తేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు,గురువారం, నుంచి కొనుగోళ్లు బంద్.రాష్ట్ర కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ ప్రకటన ప్రభుత్వం చర్చల దరిమిలా బంద్ వాయిదా. కొనుగోళ్లు యథాతథం, ఖమ్మం, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఖమ్మం పరిధిలోని సిసిఐ కొనుగోలు కేంద్రం సాయి బాలాజీ జిన్నింగు మిల్లు తల్లంపాడు నందు వ్యవసాయం, దిగుబడులు పడిపోయిన స్థితిలో పత్తి,రైతులకు మరో అకాల వర్షం,కష్టం,వచ్చిపడింది. పెట్టుబడుల కోసం ఎక్కడెక్కడో అప్పులు తెచ్చి ఆరుగాలం కష్టపడి పండిస్తే.ఇప్పుడు వారికి పత్తి పంటను అమ్ముకోవడమే గగనమవుతోంది. అంతంతమాత్రంగా వస్తున్న దిగుబడులను అమ్ముకొని పెట్టుబడి ఖర్చులైనా మిగుల్చుకోవాలని ఆరాట పడుతున్న రైతులు పంటను విక్రయించడానికి పడరాని పాట్లు పడుతున్నారు. దీనికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కఠిన నిబంధనలే కారణమన్న అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. వర్షాలు మబ్బు పట్టిన వాతావరణ పరిస్థితుల కారణంగా తేమ పరంగా ఉన్న నిబంధనలతో రైతులకు మద్దతు ధర దక్కడం లేదు.పత్తి అమ్మకాల్లో పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్'తో ఇబ్బందులు తప్పడం లేదు.మూడుసార్లకన్నా ఎక్కువగా స్లాట్లు బుక్ చేస్తే వివరాలు తీసుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఖమ్మం,జిల్లా వ్యాప్తంగా ఈసారి 33 లక్షల క్వింటాళ్ల మేర పత్తి మార్కెట్కు వస్తుందని తొలుత అంచనా వేశారు.వర్షాల కారణంగా దిగుబడులు బాగా తగ్గిపోవడంతో 6 నుంచి 8 క్వింటాళ్ల మేర మాత్రమే వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.సీసీఐ నిబంధనల ప్రకారం.తేమ 8 నుంచి 12లోపు ఉంటేనే పత్తిని కొనుగోలు చేస్తున్నారు.సాధారణంగా నవంబరు,డిసెంబరు నెలల్లో పత్తిలో తేమ 15 నుంచి 30శాతం వరకు ఉంటుందని రైతులు చెబుతున్నారు.ఎనిమిది శాతంకన్నా ఎక్కువ తేమ ఉంటే.ఎక్కువగా ఉన్న ప్రతి శాతానికి రూ.81 మేర కోత విధిస్తున్నారు.12శాతానికి మించి తేమ ఉంటే కొను గోలు చేయడం లేదు. ఫలితంగా తేమశాతం ఎక్కువగా ఉన్న రైతులు పంటను తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుం టున్నారు.జిల్లాలో ఇప్పటి వరకు సీసీఐ 412 మంది రైతుల నుంచి 7,961 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేసింది. ఇందులో క్వింటా పత్తికి సర్కారు నిర్ణయించిన మద్దతు ధర రూ.8,110 దక్కింది కేవలం 52 మంది రైతులకే! పైగా కొనుగోళ్లపైనా పరిమితులు విధించడం రైతులకు ప్రతిబంధకంగా మారింది. గత ఏడాది ఎకరానికి గరిష్ఠంగా 12 క్వింటాళ్ల వరకు పత్తిని కొనుగోలు చేస్తే,ఈసారి 7 క్వింటాళ్ల వరకే కొంటున్నారు.ఇక సీసీఐ కఠిన నిబంధనలకు జిన్నింగ్ మిల్లర్లూ ఇబ్బంది పడుతున్నారు.ప్రధానంగా ఎల్–1, ఎల్–2, ఎల్–3 నిబంధనలు ఎత్తి వేయాలని కొన్నాళ్లుగా డిమాండ్ చేస్తున్న రాష్ట్ర కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ గురువారం నుంచి కొనుగోళ్లను నిలిపివేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 322 మిల్లులకు సీసీఐ జాబ్ వర్క్ అలాట్మెంట్ చేస్తామని చెప్పి కొన్ని మిల్లులకు మాత్రమే చేయడంతో సమస్యలు పై రైతులతో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్ చర్చించారు జన్నింగ్ మిల్లుకు సంబంధించిన రికార్డులును మార్కెటింగ్ అధికారి ఈ సందర్భంగా పరిశీలించారు.ఈ నేపథ్యంలో కొనుగోళ్ల బంద్ను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.కొనుగోళ్లు యథాతథంగా సాగుతాయని చెప్పారు.

జిన్నింగ్ మిల్లుల యజమానులకూ సమస్యలే,ఎల్–1, ఎల్–2, ఎల్–3 నిబంధనలతో సంబంధం లేకుండా జిన్నింగ్ మిల్లులన్నింటికీ సమానంగా పత్తిని సరఫరా చేయాలని వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు..

# నిరుపేద విద్యార్థులకు ఆశాకిరణం.

– బిగ్ హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ.

– తెలుగు రాష్ట్రాలలో 1300 మంది విద్యార్థులకు చేయూత.

**సత్తుపల్లి నవంబర్ 07 మీ వార్త ఆర్ సి:**

అమెరికాలో స్థిరపడ్డ ప్రవాస భారతీయులచే తెలుగు రాష్ట్రాలలో 2001లో స్థాపించబడింది "బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్" సంస్థ.ఈ సంస్థ విద్యార్థికి తోడ్పడటమే లక్ష్యంగా ముందుకుసాగుతోంది. ఈ సంస్థ 2001 ఏప్రిల్‌లో ఆంధ్రప్రదేశ్‌లో కార్యకలాపాలు ప్రారంభించింది. తొలి ప్రాజెక్టును 2002లో నల్గొండ జిల్లా నాగార్జునసాగర్, గుంటూరు జిల్లా విజయపురి సౌత్ ప్రాంతంలో సంస్థ చైర్మన్ షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో ప్రారంభించింది. సంస్థ ప్రధాన ఉద్దేశ్యం.. లింగ, కుల, మత భేదాలు లేకుండా పేద, అనాధ విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించడం. విద్యార్థులలో విద్య, ఆరోగ్య అవగాహన, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించడం వంటి లక్ష్యాలతో పలు పథకాలు చేపడుతోంది. ముఖ్య కార్య కలాపాలు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం.
ప్రభుత్వ పాఠశాలల నగదు మౌలిక వసతుల అభివృద్ధి .ఉత్తమ ప్రతిభావంతులకు నగదు బహుమతులు.
అనాధ, వికలాంగ, బంధువులైన విద్యార్థులకు సదుపాయాలు. రాష్ట్రవ్యాప్త టాలెంట్ టెస్టులు.
పబ్లిక్ లైబ్రరీల ఏర్పాటుక్రీడా పోటీలు , వేసవి శిబిరాలు .
పర్యావరణ అవగాహన కార్యక్రమాల.
స్వయం ఉపాధి శిక్షణా కేంద్రాలుఉన్నత విద్యా ప్రోత్సాహం .తెలుగు రాష్ట్రాలలో 52 ప్రాజెక్టులు:ప్రస్తుతం తెలంగాణలో 26 ప్రాజెక్టులు, ఆంధ్రాలో 26 మొత్తం 52 ప్రాజెక్టులు తెలుగు రాష్ట్రాలలో కొనసాగుతున్నాయి.1300 మంది విద్యార్థులకు లబ్ధి. మొత్తం రెండు తెలుగు రాష్ట్రాల్లో 1300 మంది విద్యార్థులు సంస్థ సహాయాన్ని పొందుతున్నారు.ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిసారిగా సింగరాయపాలెంలో పథకాన్ని ప్రారంభించారు. అనంతరం కొదుమూరు, బీ.గంగారం, సత్తుపల్లి, కుర్నవల్లి, కుంచపర్తి ఉన్నత పాఠశాలలో ప్రాజెక్టులు కొనసేవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.సత్తుపల్లి ప్రాంత ప్రాజెక్టులు 2014–15లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీ.గంగారంలో ప్రాజెక్టు ప్రారంభమైంది. షేక్ లాల్ మొహమ్మద్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా, ఎస్.కే. భాషావలి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. గత 11 ఏళ్లుగా ఈ ప్రాజెక్టు అనేకమంది నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తోంది.ప్రస్తుతం షేక్ లాల్ మొహమ్మద్ ఖమ్మం జిల్లాలో 6 ప్రాజెక్టులకు బిగ్ హెల్ప్ జోనల్ డైరెక్టర్‌గా నియమించబడి, పలు పాఠశాలల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. గంగారం ప్రాజెక్టులో టాయిలెట్స్, సత్తుపల్లి ప్రాజెక్టుకు సైన్స్ ల్యాబ్ సామగ్రి, కుర్నవల్లి ప్రాజెక్టుకు టేబుల్స్, చెయిర్లు సంస్థ ద్వారా అందించబడ్డాయి., ఈ ఏడాది నుంచి గోల్డెన్ స్టార్ అవార్డు.ఈ విద్యా సంవత్సరం నుంచి 6 నుంచి 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు (గోల్డెన్ స్టార్) మెరిట్ అవార్డును అందజేస్తున్నారు..




# అమరుల ఆశయ సాధన కోసం ప్రజా యుద్ధ మార్గం.

కేంద్ర రాష్ట్ర నాయకులు మధు గౌని ఐలన్న పిలుపు.

**కారేపల్లి నవంబర్ 07 మీ వార్త ప్రతినిధి:**

ప్రజా ఉద్యమాల్లో మమేకమై అలుపెరుగని పోరాటం చేసి అమరులైన నేతల ఆశయ సాధన కోసం ప్రజా యుద్ధ మార్గం చేపట్టాలని న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవు నూరి మధు గౌని ఐలన్న పిలుపునిచ్చారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ మేరకు శుక్రవారం సింగరేణి మండలం మాదారం గ్రామంలో అమరులైన కామ్రేడ్ షేక్ బిక్కుమీయా తుమ్మలపల్లి హనుమంతరావు లా సంతాప సభ మండల నాయకులు కామ్రేడ్ కుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా గ్రామంలో ప్రదర్శన నిర్వహించి పార్టీ సీనియర్ నాయకులు నాగయ్య పార్టీ స్థూపం పై జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆవు నూరిమదన్న గౌని ఐలన్నలు మాట్లాడుతూ భారత విప్లవోద్యమ చరిత్రలో భూమికోసం భుక్తి కోసం అసమానతలు లేని విముక్తి కోసం సాయుధ పోరాటమే ఏకైక మార్గమని నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో అమరవీరులు దాదాపు 15 వేల మంది వీరులు వీర వనితలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు.అనేక నిర్బంధాలను దాడులను ఎన్కౌంటర్లను ఎదుర్కొని వారి నాయకత్వంలో అనేక విజయాలు సాధిస్తూ దాదాపు పది లక్షల ఎకరాల పోడు భూములను నరికించి భూమిలేని ఆదివాసి గిరిజన గిరిజన ఇతర పేద ప్రజలకు పంచి పెట్టారని పేర్కొన్నారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న వన్ ఆఫ్ సెవెంటీ పీసా చట్ట 2006 అటవీ హక్కుల చట్టాలను నిర్వీర్యం చేస్తూ 2022 నూతన అటవీ హక్కుల చట్టం నియమావళి పేరుతో మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకువచ్చి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసిందన్నారు. 2026 మార్చి 30 వరకు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తానని మోడీ అమిత్ షా కంకణం కట్టుకొని క్రూర రాక్షస నిర్బంధాన్ని కొనసాగిస్తూ ఎన్కౌంటర్ల పేరుతో దాదాపు 15 వందల మంది వీరులను అమాయక ఆదివాసులను ఎన్కౌంటర్ల పేరుతో హత్యకాండ చేసిందని తెలిపారు. మానవ హక్కులను విస్మరించి తీవ్ర రాక్షస నిర్బంధాన్ని కొనసాగిస్తుందని మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని దీనికి వ్యతిరేకంగా ప్రజలు రైతులు కూలీలు కార్మికులు ప్రజాస్వామికవాదులు పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ మండల కార్యదర్శి వై ప్రకాష్ కోయిల శ్రీనివాస్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి వై జానకి బి వీరు గడ్డ వెంకన్న కావేటి నాగేశ్వరరావు నరేష్ సురేష్ సతీష్ ఎర్రయ్య శివయ్య గురవయ్య గోవిందు అంజి అలం చంద్రయ్య బైరు మల్ల లక్ష్మయ్య తావూరియా నాగయ్య నరసింహారావు విష్ణు నారాయణ జితేందర్ రాంబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..






## యువతిని వేధిస్తున్న ఆర్ఎంపి

పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

**కారేపల్లి నవంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** బ్లాక్ మెయిల్ చేస్తూ వేధిస్తున్న ఆర్ఎంపి పై మండల పరిధిలోని రేలకాయలపల్లి గ్రామానికి చెందిన ఓ యువతి శనివారం కారేపల్లి పోలీస్ స్టేషన్ లో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది వివరాలు ఇలా ఉన్నాయి ఏన్కూరు గ్రామానికి చెందిన ఓ ఆర్.ఎం.పి కొంతకాలంగా వైద్యం అందించేందుకు అదే గ్రామంలో నివాసం ఉంటున్నాడు. వృత్తిలో భాగంగా యువతితో పరిచయం ఏర్పర్చుకున్నాడు.ఈ క్రమంలో ఆమెతో సన్నిహితంగా ఉండి దిగిన ఫోటోలను తీసుకున్నాడు. ఆ ఫోటోలను అడ్డం పెట్టుకొని యువతికి చూపిస్తూ పెళ్లి చేసుకోవాలని లేదంటే సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బ్లాక్ మెయిల్ కి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి యువతి వ్యక్తిగత పనులకు వెళ్లే క్రమంలో కూడా ద్విచక్ర వాహనంపై వెంటపడుతూ వేధింపులకు గురి చేస్తున్న క్రమంలో వేధింపులు తట్టుకోలేక యువతి తన కుటుంబ సభ్యులకు తెలపడంతో స్థానిక కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కారేపల్లి ఎస్సై గోపి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు..

## అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం!

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంద) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.



**మణుగూరు నవంబర్ 07 మీ వార్త ప్రతినిధి :** అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. నవంబర్ 1 నుండి 9 వరకు జరుగుతున్న అమరవీరుల సంస్మరణ సభల వారోత్సవాల్లో భాగంగా మణుగూరు లోని స్థానిక పార్టీ కార్యాలయంలో బత్తుల. వెంకటేశ్వర్లు అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో దోపిడీ, పీడనలు లేని సమ సమాజం కావాలని, ధనిక, పేద బేధం లేకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కలలు కని అందుకోసం తమ జీవితాలను త్యాగం చేసి ఎంతోమంది అమరవీరులయ్యారని అన్నారు. అమరులు ఏ ఆశయం కోసం అయితే పోరాడి అమరులయ్యారో ఆ ఆశయ సాధన కోసం మనమంతా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కాంపాటి పృథ్వీ, నాయకులు సంజీవరెడ్డి, జానయ్య, మిట్టపల్లి రాజేందర్ మల్లెల. రామయ్య జే. యాకయ్య, సతీష్, నరసింహారావు, రాజు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## నవంబర్ నెలాఖరు లోపు లక్ష్య మేరకు చేప పిల్లలను విడుదల చేయాలి

– జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి. శ్రీజ

– ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో చేప పిల్లలను విడుదల



**ఖమ్మం నవంబర్ 07 మీ వార్త స్టాఫర్ :** ఖమ్మం నవంబర్ నెలాఖరు లోపు లక్ష్యం మేరకు చేప పిల్లలను విడుదల చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ పి. శ్రీజ తెలిపారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో చేప పిల్లల పంపిణీ చేసే డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ను పరిశీలించారు. అనంతరం ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మండల స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ కమిటీ ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల సజావుగా జరగాలని అన్నారు. ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో 28 వేల 800 చేప పిల్లలు విడుదల చేయాల్సి ఉన్నదని, రవ్వ, బొచ్చ, బంగారు తీగ రకాల చేప పిల్లలను శు క్రవారం నల్ల చెరువులో విడుదల చేయడం జరిగిందని, అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని 38 చెరువులలో 9.5 లక్షల చేప పిల్లలు నెలాఖరు లోపు విడతల వారీగా విడుదల చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఎంపిడిఓ కె. రవికుమార్, ఎంపీవో శ్రీదేవి, ఫిషరీస్ మండల ఇంచార్జ్ లు నవీన్, లక్ష్మణ్, సరిత, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## నిరుపయోగంగా బోరు మోటర్

– అధికారులు బోరు మోటారు రిపేరు చేయరు.



**కారేపల్లి నవంబర్ 07 మీ వార్త ప్రతినిధి:** రెండు సంవత్సరాలుగా మోటారు మరమ్మతులకు గురై ఎవరు పట్టించుకోకపోవడంతో నేడు నిరుపయోగంగా మారిన వైనం ఇది దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ హరిజనవాడలో ఏర్పాటుచేసిన బోర్ ఎన్నో కుటుంబాలకు నీటిని సరఫరా అందించింది. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గతంలో ఆ బోర్ కు విద్యుత్ మోటార్ ఏర్పాటు చేశారు. అయితే ఏర్పాటుచేసిన విద్యుత్ మోటారు రెండు సంవత్సరాల క్రితం మరమ్మత్తుల గురి అయింది. గ్రామపంచాయతీ అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రజలకు ఉపయోగం లేకుండా పోయింది. ప్రస్తుతం విద్యుత్ మోటార్కు సుమారు పదివేల రూపాయలు వ్యయం చేస్తే మోటారు పనిచేసి ప్రజలకు నీటి సరఫరా చేసే వీలు కలుగుతుంది. ఈ విషయమై స్థానికులు పలుమార్లు విన్నవించుకున్న ఎవరు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆ సహనం వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్ బోరును ఇప్పటికైనా అధికారులు పట్టించుకుంటే స్థానిక అవసరాలకు వినియోగపడే అవకాశం ఉంటుందని స్థానికులు కోరుకుంటున్నారు..

## బిఆర్ఎస్ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన తాండ్ర వెంకటేశ్వరరావు

**ములకలపల్లి నవంబర్ 07 మీ వార్త ప్రతినిధి:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం పోగలపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ టిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు తెలంగాణ రాష్ట మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా ఎన్ఆర్ఐ టీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరావు కలిసి ఐటీ లో తెలంగాణ లో విస్తరణ పై చర్చించి నట్లు వెంకటేశ్వరావు తెల్పినారు, ఈ సందర్భంగా టిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా లో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు చాలా ప్రజలకు ఉపయోగ దాయకంగా ఉన్నాయి అని అంబులెన్స్.కోవిడ్ లో సేవలు, రైతులు విద్యుత్ సరఫరా, విద్యార్థులకు కంప్యూటర్స్ ల్యాబ్స్ అందించటం లాంటి బహుముఖ సేవా కార్యక్రమాలు చేస్తున్న వెంకటేశ్వర రావు ని కేటీఆర్ అభినందించారు, అని ట్రస్ట్ మెంబెర్ ఇనుగంటి రాము తెలియ చేశారు..

## ఈ దేశ విముక్తి, మనిషిని మనిషి దోచే దోపిడీ సమాజం పోవాలి సమసమాజం రావాలి

- అమరవీరుల సంస్మరణ సభ సి పి ఐ యంఎల్ మాస్ లైన్



ములకలపల్లి నవంబర్ 07 మీ వార్త ప్రతినిధి: శుక్రవారం రోజున భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామంలో కోర్సా పోతప్ప,(ధర్మన్న ) కోర్సా వెంకప్ప ( నర్సన్న ) స్తూపం వద్ద మడివి వెంకమ్మ మడివి నాగమణి వేట్లా శ్రీదేవి లు అమరవీరుల జెండా ఆవిష్కరించి న్నారు. అమరవీరుల సంస్మరణ సభ కుంజా అర్జున్ అధ్యక్షతన జరిగింది.

ఈ సభను ఉద్దేశించి మాట్లాడుతున్న సి పి ఐ యంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రాణం ఎంతో విలువైనది. జీవితం అత్యున్నతమైనది. తమ ప్రాణం, జీవితం కంటే ఎందరో కమ్యూనిస్టు విప్లవకారులు సోషలిస్టు ఆశయాన్ని మహోన్నతంగా భావించారు. తమ కృషి, త్యాగం ఫలించి ఈ దేశంలో సోషలిస్టు సమాజ స్వప్నం ఫలించాలని కలగన్నారు. వీరోచిత తెలంగాణా సాయుధ పోరాటం, నగ్జల్బరీ, దాని కొనసాగింపుగా సాగిన శ్రీకాకుళం గోదావరి లోయ పోరాటాలలో ఎంతో మంది ఉన్నతమైన త్యాగాలు చేసి ప్రజలకు భూమి, హక్కులు సాధించి పెట్టారు. ప్రజలతో సామాజిక విప్లవ చైతన్యం తగిలించారు. సమరశీలతను సమాజానికి అందించారు. అని అన్నారు. కామ్రేడ్ రాలయ సుభాష్ చంద్రబోస్, డీ. వి కృష్ణ, విక్రమ్, సత్యనారాయణ సింగ్, కానూ సన్యాల్, శ్రీ రాలయ చంద్రశేఖర్, రామనర్సయ్య, పైలావాసు దేవరావు, మాదాల నారాయణస్వామి, ధర్మన్న,దొరన్న, మాధవన్న, ఎల్లన్న, కాచనపల్లి అమరవీరులు, ముస్మి అమరవీరులు మురళి, పగడాల వెంకన్న, బాటన్న, లింగన్న, మేముపల్లి కిరణ్, పిట్ల ఎల్లన్న, కుమారస్వామి, కట్టా నర్సింహారెడ్డి, యానాల మల్లారెడ్డి,
ఏనుగు అప్పయ్య ఇలా ఎందరెందరో ఈ విప్లవోద్యమంలో తమ జీవితాలను ధారపోశారు. అలాగే అశ్వారావుపేట మండలం ప్రాంతంలో అమరవీరులు కామ్రేడ్స్ లు కోర్సా పోతప్ప( ధర్మన్న ) కోర్సా వెంకప్ప ( నర్సన్న )పెను బెల్లీ బజార్ చింతాల ముత్తయ్య ( పుల్లన్న ) తదితరులు అమరులు అయిన్నారు. అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు మాట్లాడిన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ మాస్ లైన్ గ్రామ నాయకులు మడకం రామకృష్ణ జెడ్డి అజితా సున్నం మున్నేష్ కురం రాజులు పాయం పోతురాజు సున్నం రామారావు చిద్దుల చిన్నా కాటూరి పెద్ద వెంకటేష్ మడకం వీరభద్రం పొట్టా మోహన్ మడివి వెంకమ్మ మడివి నాగమణి వేట్లా శ్రీదేవి కుర్సం పోతురాజు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన బిఆర్ఎస్ శ్రేణులు

- మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ సున్నం నాగమణి, ఐదు మండలాల బిఆర్ఎస్ నాయకులు
- నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసిన కాంగ్రెస్ - మెచ్చా

**అశ్వారావుపేట నవంబర్ 07 మీ వార్త ఆర్ సి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు మేరకు శుక్రవారం అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, ములకలపల్లి మాజీ జెడ్పీటీసీ సున్నం నాగమనీ ఐదు మండలాల బిఆర్ఎస్ నాయకులతో కలిసి అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులు నరకానికి మార్గాలుగా మారాయని. ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న కనీసం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు చీమ కుట్టినట్లు కూడా లేదని డి.ఎం.ఎఫ్.టి (మైనింగ్), సి.ఎస్.ఆర్ నిధులు ఎక్కడికి వెళ్తున్నాయో అర్ధం కావడం లేదని. సిట్/స్టాండ్ ఎమ్మెల్యేలు తప్ప ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం నిలబడేవారు లేరని. అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఒక్క రోడ్డు కూడా పొయ్య లేదని, పొయ్యక పోగా గుంతలు పడ్డ రోడ్లకు సైతం మరమ్మతులు చేసే దిక్కు లేదని. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో 23 కోట్లతో సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసి పనులను మొదలు పెడితే 2 సం.లు దాటినా ఆ పనులను పూర్తి చెయ్యకపోవడం తో అశ్వారావుపేటలో నివసించే ప్రజలు, వ్యాపారస్తులు మరియు పట్టణానికి వచ్చే అనేకమంది నరకం చూస్తున్నారని. భారీ వాహనాలు వెళ్ళే క్రమంలో ఆ రాళ్ళు ఎగిరివచ్చి అద్దాలపై పడి పగిలే పరిస్థితి ఉన్న కనీసం కన్నెత్తి చూసిన నాధుడు లేడని.గిరిజన గ్రామాల్లో మంచి నీరు రావడం లేదు వీధి లైట్లు వెలగడం లేదు చెత్త ట్రాక్టర్ రావడం లేదు మాహా ప్రభు అని వేడుకున్నా పట్టించుకోవడంలేదని మహిళలు రోడ్డెక్కి తమ బాధను నిరసన రూపంలో తెలియజేస్తున్నారని. నన్ను గెలిపించకపోయిన నాకే బాధ వేసి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరానని. గెలిపించిన ప్రజలను గాలికి వదిలేసి ఇంకెవరినో గెలిపించాలని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎమ్మెల్యేలు అందరూ హంగామా చెయ్యడం విచిత్రంగా ఉందని. మణుగూరులో పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి హేయమైన చర్యని. ఏదైనా ఉంటే కోర్టు ద్వారా చూసుకోవాలి కానీ ఇలాంటి రౌడీ రాజకీయాలు చేయడం ఏంటని మండిపడ్డారు. రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని కాంగ్రెస్ పార్టీ సృష్టిస్తుందని. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి రావాల్సిన నిధులు వచ్చే దాకా నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను పూడ్చే వరకు మరిగి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై మొదలైన పనులను వెంటన్ పూర్తి చేసే వరకు ఈ పోరాటం ఆపేది లేదని..వెంటనే స్పందించి పరిష్కరించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# సింగరేణి పాఠశాలలో ఘనంగా చెకుముకి పాఠశాల స్థాయిసైన్స్ సంబరాలు

- విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి
- మణుగూరు ఎంఈఓ స్వర్ణ జ్యోతి

**కొత్తగూడెం నవంబర్ 07 మీ వార్త ఆర్ సి:** సివి రామన్ 137వ జయంతిని పురస్కరించుకొని సింగరేణి ఉన్నత పాఠశాల పీవీ కాలనీ నందు చెకుముకి సైన్స్ సంబరాలను ప్రారంభించడం జరిగింది, విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానాన్ని ఆలోచన దృక్పథాన్ని రేకెత్తించే విధంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలను మణుగూరు సింగరేణి ఉన్నత పాఠశాల పివి కాలనీ నందు పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యా శాఖ అధికారి స్వర్ణ జ్యోతి విచ్చేసి సర్ సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు శాస్త్రీయ విజ్ఞానంతో ఆలోచించాలని, కొత్త కొత్త ఆలోచనలు కలిగి ఉండాలని పాత ఆచారాలను మూఢనమ్మకాలను వదిలివేయాలని అలాగే మీ తోటి వారికి చుట్టుపక్కల వారికి అందరికీ మీ సాధ్యమైనంత



వరకు శాస్త్రీయ అవగాహన కలిగించాలని తెలియజేశారు, అలాగే పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం వేణు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన పెంచుకోవాలని, సర్ సివి రామన్ లాంటి శాస్త్రవేత్తల కృషి ఫలితంగా మన దేశం ఎంత అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగుతుందని కాబట్టి నేటి విద్యార్థులు కూడా అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తే ఈ దేశం ఇక ముందుకు వెళుతుందని ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉండాలని తెలియజేశారు, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మంది విద్యార్థులకు చెకుముకి సైన్స్ సంబరాల ద్వారా వారిలో ఉన్నటువంటి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని బయటకు తీసి వారిలో ఆలోచన దృక్పథాన్ని పెంపొందించడం లో మా జన విజ్ఞాన వేదిక ఎప్పుడూ ముందు ఉంటుందని వారు తెలియజేశారు, ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థుల చేత శాస్త్రీయ ఆలోచన పెంపొందించే నాటికలు, నృత్యాలతోటి ఆలరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో విజేతలు, పదవ తరగతి చదువుతున్న సంకీర్తన, 9వ తరగతి చదువుతున్న భువనేశ్వరి, 8వ తరగతి చదువుతున్న తౌశిక్,కు సింగరేణి హాస్పిటల్ ఇన్నయ్య బహుమతులు అందించారు, కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే మమత, బి లలిత, ఎం రజిత, ఈ స్రవంతి, ఎస్ డి రాజియా, ఎం సింధు ప్రియా, తాహెర్ పాష , శత్రునాయక్ , హిమబిందు,తదితరులు పాల్గొన్నారు..

# వెయ్యేళ్ళు వర్ధిల్లు

- పులిపాటి విద్యాసంస్థల అధినేత దంపతులకు తెలుగు రాష్ట్ర జనత విశేష్
- వాసవిమాత ముద్దు బిడ్డ పులిపాటికి అభిమానుల ఆత్మీయత శుభాకాంక్షల వెల్లువ
- ఖమ్మం ఆర్యవైశ్యల ఆణిముత్యం పులిపాటి, పద్మప్రియల వివాహ మహోత్సవ సంబురం

**ఖమ్మం నవంబర్ 07 మీ వార్త స్టాఫర్ :**

ఖమ్మం ఆకలితో అలమటించే వారికి పట్టెడన్నం పెట్టి విద్యను అభ్యసించే వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ కష్టం ఉన్నచోట ఆ కష్టానికి తీర్చే మానవ రూపంలో ఉన్న దేవుడు అని నిరుపేదల మోములో వెలుగులు నింపుతూ లక్షలాదిమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేసి సమాజంలో సామాజిక తత్వవేత్తగా నిగర్విగా..సౌమ్యుడుగా రాజకీయనేతగా విద్యావేత్తగా స్వచ్ఛంద సేవా తత్పరుడిగా సేవా సంస్థల పేరుతో అనేక సేవా కార్యక్రమాలను ముమ్మరం చేస్తూ రాజకీయ సామాజిక ఆర్థిక రంగాలలో ఏమాత్రం తీసిపోని వారు ఉన్నారంటే వారే మన తెలంగాణ ముద్దుబిడ్డ. ఇంతకు వారెవరో చెప్పనే లేదు కదు. ఇంకెవరండి...మన పులిపాటి ప్రసాదే... నిరుపేద విద్యార్థుల మోముల్లో విద్యా కుసుమాలు పూయి%శీ%చిన మహోన్నత వ్యక్తి మన పులిపాటి.. ఆర్యవైశ్యుల ఆణిముత్యం కూడా ఈయనే.. ఇహ పర లోకాలలో పుణ్య ప్రాప్తి లభించాలని భావించే వ్యక్తిగా అన్నార్థులు తమ సహాయార్థం కోసం వచ్చిన వారికి అండగా సామాన్య ప్రజల సమస్యల పరిష్కారంలో అన్నగా పులిపాటి ప్రసాద్ నిలుస్తున్నారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇంతకీ పులిపాటి ప్రసాద్ గురించి ప్రస్తావన ఎందుకు వస్తుందనే కదా మీ సందేహం.తన వివాహ మహోత్సవ వేడుక సందర్భంగా ఖమ్మం పురవీధులన్నీ సామాజిక సేవలలో అన్నదానాలు పండ్లు పంపిణీ.రక్త దాన కార్యక్రమాలు ఇతర వినోద కార్యక్రమాలు అంబరానంటాయి. పులిపాటి ప్రసాద్ - పద్మప్రియ వివాహ మహోత్సవ వేడుక సందర్భంగా పులిపాటి ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కనకదుర్గ మాత ఆశీర్వచన దర్శనం కోసం వెళ్లగా పులిపాటి ప్రసాద్ ఆత్మీయులు, అభిమానులు ఆయన వివాహ మహోత్సవ వేడుక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తన విద్యా సంస్థల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు సైతం తమ చైర్మన్, తమ విద్య సంస్థల అధినేత వెయ్యేళ్ళు వర్ధిల్లాలని వారు భగవంతుని ప్రార్థించారు.సామాజిక సేవల సందర్భాన్ని విద్యార్థులు కనులారా వీక్షించి ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్ లో ముమ్మరం చేయాలని తమ విద్యారంగం పట్ల ఉన్నత ప్రమాణాలతో తమను అభివృద్ధి వైపు నడిపించే విధంగా కృషి చేయాలని తమ చైర్మన్ పులిపాటి ప్రసాద్ పద్మప్రియలు ఆయు రారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వెలసిల్లాలని విద్యార్థులు సైతం భగవంతుని కోరుకున్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డు ప్రాంతంలో గల పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ లో తన అభిమానులు విద్యార్థులు ఉద్యోగ అధికారులు ఉద్యోగులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి తన బాస్ చల్లంగా ఉండాలంటూ ఆశీర్వచనాలు దీవెనలు ప్రార్థనలతో పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ ప్రాంగణం మురిసిపోయింది. పులిపాటి ప్రసాద్ విద్యాసంస్థల అధినేత ఖమ్మం పుర సమితి మహాత్మా గాంధీ ఫౌండేషన్ ఖమ్మం పౌరసమితి ఆధ్వర్యంలో పులిపాటి ప్రసాద్ పద్మప్రియ వివాహ మహోత్సవ వేడుకలు ఉదయం 8.30 నిమిషములకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో ఘనంగా పూజలు జరిగి ఆశీర్వచనం పొంది కనకదుర్గా మాతా దీవెనలకోసం పయనమయ్యారు. ఉదయం 9.30 నిమిషమూలకు మామిళ్లగూడెం వినాయక ఆలయం లో అభిమానులు పూజలు నిర్వహించారు. 11.10 గంటలకు పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ నందు గల మాతృశ్రీ కావ్యా హాస్పిటల్ ప్రాంగణంలో గల పేషెంట్స్ కి పండ్ల పంపిణీ చేశారు..11.45నిమిషములకు డీఆర్. పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ నందు పౌరసమితి మహాత్మాగాంధీ పౌండేషన్ కార్యాలయం లో కేక్ కటింగ్ చేయించడం జరిగింది దానికి అధిధులుగా కూరాకుల నాగభూషణం సతీమణి తో ఆశీస్సులు అందించడం జరిగినది కొంకిమళ్ళ మృత్యుంజయరావు
కొదుమూరు మోహన్ రావు వాసవి క్లబ్ మామిల్లగూడెం అధ్యక్షులు పుల్లారావు ఆర్యవైశ్య సంఘం కొదుమూరు భద్రయ్య, చెలపాటి నరసింహారావు, అరవింద కుమార్, కృష్ణ ప్రసాద్, ఐలయ్య తదితరులు హాజరయ్యారు.12. ?50 నిముషాలకు ముస్తఫా నగర్ నందు గల దుర్గాభవాని వృధశ్రమం నందు పోతినేని వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు జానిపాషా చక్రవర్తి ఖాసీం బి ఫార్మసి ప్రిన్సిపాల్ రామకృష్ణ పారామెడికల్ ప్రిన్సిపాల్ ప్రతాప్ బీఎస్సీ నర్సింగ్ ప్రిన్సిపాల్ శ్వేత మరియు పులిపాటి విద్యాసమస్థల నాన్ టీచింగ్ టీచింగ్ బృందం హాజరయ్యారు. 3.00 గంటలకు నిరుపేదలకు వస్త్ర దానం, సాయంత్రం 5 గంటలకు పులిపాటి గ్రూప్ ఆఫ్ ఇనిస్ట్యూట్ అడ్మిన్ ఆఫీసర్ నీరజ , ఇంచార్జ్ ప్రవణ్య ,చైతన్య ,మై హెూమ్ గోల్డ్ హాస్టల్ నందు విద్యార్థులకు అంత్యాక్షరి , ఆటల పోటీలు నిర్వహించి అనంతరం కేక్ కటింగ్ చేయి%శీ%చి విద్యార్థులకు రుచికరమైన భోజనం ఏర్పాటుచేశారు. పురస్కారాలు అవార్డులు పులిపాటికి అవార్డుల పంట, ఇటీవల ఈసామాజిక సేవకుడికి జీ తెలుగు అచీవర్స్ అవార్డ్ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా పురస్కారం నటుడు రచయిత తనికెళ్ళ భరణి ప్లే బ్యాక్ వాద్యతలు చేపట్టడం వాటి రాజకీయాల్లో సింగర్ మంగ్లీ





రికార్డ్ హెరిల్డింగ్ మౌంటెనీట్ కజావర్ పూర్ణ పాల్గొన్నారు. సేవలకు ఉత్తమ పురాస్కారాలెన్నో కరోనా మహన్నది ప్రపంచాన్ని వణికించిన సమయంలో చ్యాక్ పులిపాటి ప్రసాద్ తెగువ మారి ప్రజలకు ఆపన్న హస్తం అందించారు. జిల్లా కోర్టులో న్యాయవాదులతో పాటు వందలాది నుంచి సరుపేద ప్రజానీకానికి 18 లక్షలను వచ్చింది నిత్యావన విస్తువులు మందులను పంపిణీ చేశారు. అలాగే తను సర్సింగ్, పారా మెడికల్ కళాశాలల్లో చదువుతున్న 71 నుండి నిరుపేద పిల్లలకు వారి ఆర్థిక స్థితిని బట్టి రాయితీ విధానం మేర ఫీజులను తగ్గించరం. మినహాయించడం ద్వారా తల్లిదండ్రుల మన్ననలు పొందారు. రాజకీయ అరంగేట్రం చేసిన తొమనాళ్లలో తెలుగుదేశం పార్టీలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్న పులిపాటికి కాంగ్రెస్ సర్వారు పదవి కట్టబెట్టడం సాధారణ విషయమేమీ కాదు కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో రాష్ట్ర ప్రజల విజ్ఞప్తుల మేరకు మద్యపాన సన్ని అమలులోకి తేవాల్సి వచ్చింది. ఇలాంటి గురుతర బాధ్యతను మోసేందుకు వావిలాల గోపాలకృష్ణయ్యరు రాష్ట్ర మద్యపాన నిషేధ కమిటీకి వైనన్ గా విద్యార నియమించింది. క్రీరామమూర్తిని రాష్ట్ర కన్వీనర్ ఎంపిక వేయగా ఖమ్మం జిల్లాలో గురుతర బాధ్యతను మోసే అవకాటు వారు తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఉన్న పులిపాటి ప్రసాద్ కు దక్కింది. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయంలోనే గుర్తింపు తెచ్చుకున్న ఖమ్మం పులిపాటి. సందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో ఎన్టీఆర్ యువ సేవ సంఘం లో పని చేసి అత్యుత్తమ ఫలితాలు మన పులిపాటికి దక్కాయి. సాక్షాత్తు ముఖ్యమంత్రి పేషీలో ఉన్న ఎన్టీఆర్ భద్రతా మండలికి చైర్మెన్ గా వ్యవహరించగా నూనూగు మీసాల ప్రాయంలో పులిపాటి ప్రసాద్ డైరెక్టర్ గా వ్యవహరించాడు. శాసనసభ స్పీకర్ చేస్తున్న శ్రీపాదరావు యనమల రామకృష్ణుడుని జిల్లాకు రప్పించి వారి ద్వారా వినియోగదారుల సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి ప్రతిపక్షాలను సైతం ముక్కున వేలేసుకునేలా చేసిన ఘనత పులిపాటి సొంతం. అప్పటి జిల్లా కలెక్టర్. జిల్లా జడ్డలను ఈ మహోన్నత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేశారు. అన్న జాగృతి సంస్థ పేరట ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం పులిపాటి చేసిన కృషికి అద్భుతమైన గుర్తింపు లభించిందన్నారు..

## పోడు భూములలో కందకాలను తీయడం నిలిపివేయాలి: చర్ల జేపీసీ డిమాండ్

పోడు భూములకు పట్టాలుమంజూరు చేయాలి

**చర్ల నవంబర్ 07 మీ వార్త ప్రతినిధి:**

ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఆపాలి చర్ల మండలంలోని తిమ్మిరి గూడెం గ్రామంలో ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం నశించాలని ఆదివాసి జేపీసీ నాయకులు చర్ల తహసీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆదివాసి గ్రామాలలో ఎన్నో ఏళ్ల నుంచి సాగు చేసుకుని జీవిస్తున్న ఆది ఆదివాసీలపై కందకాలుతీస్తూ పంటలను ధ్వంసం చేస్తూ దర్జానికి పాల్పడటం సరైన విధానం కాదని 5వ ఏరియా షెడ్యూల్ అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం ప్రతి ఆదివాసీలకు పరికరాలు దాక భూమి అర్హులని భూమి వారి హక్కు ఆదివాసిల ఐక్యంగా పోరాటాల ద్వారా మన భూమిని మనమే కాపాడుకోవాలని కానీ కావాలనే కందకాలు తీస్తూ భూమిపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఇది సరైన విధానం కాదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో చర్ల మండల జేపీసీ చైర్మన్ కోరం సూర్యనారాయణ, మానవ హక్కుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్,ఇర్ప రాజు దొర,ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యకులు కె. అభి, సెక్రటరీ కాక నరసింహారావు,ఆదివాసి గ్రామల నాయకులు పాల్గొన్నారు..



# ఎస్‌హెచ్ జీ సభ్యులకు ఇందిరా మహిళాశక్తి చీరలు

## సిద్ధమవుతున్న 64 లక్షల చీరలు

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల :** ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తిని పరిశీలించిన 32 జిల్లా సమాఖ్యల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుఐడీఓసీలో సమావేశం.రాష్ట్రంలోని అన్ని మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేసేందుకు ఇందిరా మహిళా శక్తి చీరలు యూని ఫామ్స్, సిద్ధవుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల పంపిణీ చేసే ఇందిరా మహిళా శక్తి చీరల యూనిఫామ్స్,ఉత్పత్తి ప్రక్రియ, ఇతర అంశాలను నేరుగా తెలుసుకునేందుకు రాష్ట్రంలోని 32 జిల్లాల నుంచి జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు జిల్లాకు రాగా, వారితో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ఇందిరా మహిళా శక్తి కింద మహిళలకు చీరలు అందజేయడంతో ఇటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కార్మికులు ఎంతో నైపుణ్యంతో చీరలు నేస్తారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేశామని తెలిపారు.మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందితే తమ కుటుంబంతోపాటు సమాజ అభివృద్ధి సాధ్యమనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి పథకంలో మహిళలను భాగస్వాములను చేస్తుందని వెల్లడించారు. ప్రతి ఎస్ హెచ్ జీ మహిళా రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించి, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వస్త్ర ఉత్పత్తి పరిశీలన:సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వెంకట్రావునగర్ లోని మరమగ్గాల యూనిట్, గీతానగర్ లోని ప్రాసెసింగ్ యూనిట్, వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంను పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి మరమగ్గాల పై సిద్ధం అవుతున్న చీరలను ఇంచార్జి కలెక్టర్, ఆయా జిల్లాల మహిళా సంఘాల బాధ్యులు నేరుగా పరిశీలించారు. దారం నుంచి చీరల తయారయ్యే విధానాన్ని చూసి, దాని వివరాలను కార్మికులు, యజమానులను మహిళలు అడిగి తెలుసుకున్నారు. తాము వివిధ రకాల చీరలు కొనుగోలు చేసి వినియోగిస్తామని, మొదటి సారి వాటి తయారీ ప్రక్రియ, ఇతర దశలు, ప్యాకింగ్, గోడౌన్ ను నేరుగా చూసే అవకాశం వచ్చిందని తెలిపారు. కార్మికుల నైపుణ్యం, తయారీ విధానంపై అవగాహన వచ్చిందని పేర్కొన్నారు. ఎంతో నాణ్యతతో ఇందిరా మహిళా శక్తి చీరలు సిద్ధమవుతున్నాయని వివరించారు. సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర్ రావు, డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# యువతే దేశ భవిష్యత్తు





## చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఎదగాలి

## ర్యాగింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల :** యువతే దేశ భవిష్యత్తు కాబట్టి, వారు చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు.శుక్రవారంకొండగట్టు జేఎన్ టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ .. "విద్య అనేది కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాదు, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి ఉపయోగపడే ఆధ్యాత్మిక శక్తి అని ప్రతి విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, కష్టపడి చదువుకోవడం, ముఖ్యమని" అన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ విలువలను అలవరచుకోవాలి," అని అన్నారు. యువతే దేశ భవిష్యత్తు కాబట్టి, వారు చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.సోషల్ మీడియాలో సమయాన్ని వృథా చేయకుండా, దానిని నేర్చుకోవడానికీ, కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడానికీ వినియోగించుకోవాలని సూచించారు.సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, తెలియని లింకులు, ఫేక్ ఐడీలకు స్పందించకూడదని సూచించారు. కళాశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడిక, ప్రవర్తన పట్ల శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. సీనియర్లు జూనియర్లు అనే తేడా లేకుండా స్నేహపూర్వక వాతావరణం లో విద్యాభ్యాసం కొనసాగించాలని, ర్యాగింగ్ వంటి చర్యలకు దూరంగా ఉండాలని, సమాజంలో ఆదర్శవంతులుగా నిలవాలని అన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వాడకం భవిష్యత్తును నాశనం చేస్తుందని ఈలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ వారికి అందివ్వాలని తెలిపారు. విద్యార్థులు చేడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుని, కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి

## జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత



**జగిత్యాల :** వరి ధాన్యంకొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సూచించారు. జిల్లాలోని మల్యాల మండలం రామన్నపేట తోపాటు పోతారం, రాజారం గ్రామాల్లో ప్యాడి సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ బి.ఎస్ లత పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు తేమయంత్రాలు ప్యాడి క్లీనర్స్ టార్ఫలెన్లు సరిపోయినన్ని అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. వరి ధాన్యం కేంద్రంలో నిర్వాహకులు వివరాలు మద్దతు ధర టోల్ ఫ్రీ నెంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.రైతులు వారి ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి పంట రుసుము సకాలంలో రైతులు ఖాతాలో జమ అయ్యేలా చూడాలని సూచించారు అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు.రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పంటకు మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి 2389 బి గ్రేడ్ రకానికి 2369 కల్పిస్తుందని రైతులు వరి ధాన్యము ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలని తెలిపారు.ధాన్యాన్ని శుభ్రపరిచి తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు.వరి కొనుగోలు ప్రక్రియలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నంబర్ 18004258187 ను సంప్రదించాలని తెలిపారు. ఈ పరిశీలనలో డిఎస్ఓ జితేందర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 10, 11 తేదీల్లో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్

**హైదరాబాద్ :** తెలంగాణ జూనియర్ పంచాయతీ కార్యదర్శి పోస్టులకు సంబంధించిన కీలక అప్‌డేట్‌ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. స్పోర్ట్స్ కోటా కింద భర్తీ చేయనున్న పోస్లుకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ నవంబర్ 10, 11 తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో ఆయా తేదీల్లో నిర్వహించనుంది. ఈ మేరకు సంబంధిత వివరాలతో ప్రకటన జారీ చేసింది. పంచాయతీ కార్యదర్శుల ఎంపికలో భాగంగా ఈ రెండు రోజుల పాటు సర్టిఫికేట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు పంచాయతీరాజ్ శాఖ వెల్లడించింది.సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే అభ్యర్థులు తమతోపాటు రాత పరీక్ష హాల్ టికెట్, పదో తరగతి, ఇంటర్, డిగ్రీల సర్టిఫికెట్లు, ఒకటో తరగతి నుంచి 7వ తరగతి చదివినట్లు ధ్రువీకరించే లోకల్ సర్టిఫికెట్, ప్రభుత్వ ఉద్యోగులైతే నో అబ్జక్షన్ సర్టిఫికెట్.. సర్వీస్ సర్టిఫికెట్లు, స్పోర్ట్స్ సర్టిఫికెట్, ఆధార్ కార్డులు తీసుకెళ్లాలి. ఒరిజినల్ పత్రాలతోపాటు జిరాక్స్ సెట్లు కూడా తమతోపాటు తీసుకెళ్లవల్సి ఉంటుంది. ఈ మేరకు అభ్యర్థులకు సూచనలు జారీచేస్తూ ప్రకటనలో పేర్కొంది.కాగా 2019లో కోర్టు వివాదాల నేపథ్యంలో స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన అభ్యర్థులను తొలగించిన విషయం తెలిసిందే. ఇప్పుడు వారితో పాటు కొత్తగా ఎంపికైన 172 మందికి కూడా సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. ఈ మేరకు అభ్యర్థులు గమనించవల్సి ఉంది.

# వార్డులోని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి



**వనపర్తి :** వనపర్తి జిల్లా కేంద్రంలోని 33 వ వార్డులో విద్యుత్ సమస్యలపై మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ ఫోన్ ద్వారా అధికారులకు విన్నపించగా వార్డులో పర్యటించడం జరిగింది. వార్డులో లో వోల్టేజీ సమస్య మురుగు కాలువలో ఇనుప స్తంభాలు తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయడం నివాస గృహాలకు దగ్గరలో ఉన్న విద్యుత్ వైర్లను ప్రమాదం లేకుండా ఏర్పాటు చేయాలని శ్రీ వెంకటేశ్వర దేవాలయం ముందు రోడ్డు ఇరువైపులా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి రోడ్డుపైన వైర్లు లేకుండా చూడాలని మరియు భూమిపైనున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వెంటనే ప్రమాదాలకు గురి కాకుండా సేఫ్ జోన్ లో ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు వార్డు మొత్తం తిరిగి సూచించడం జరిగింది వార్డులోకి వచ్చిన విద్యుత్ అధికారులు ాాఇ. ఆఇ.ంఇ అధికారులు వెంటనే వార్డులోని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని అసిస్టెంట్ ఏఈ లైన్మెన్ లకు ఆదేశాలు జారీ చేసి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది

# వికాసం- విధ్వంసానికి మధ్య

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..

## మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు

**హైదరాబాద్ :** హైడ్రా పేరిట జరుగుతున్న అరాచకాలు ప్రజలు గమనించాలని కోరారు. ఈ సందర్భంగా సోమాజీ గూడాలో ప్రెస్ క్లబ్ లో మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. వికాసం- విధ్వంసానికి మధ్య ఎన్నిక జరగబోతుందని తెలియజేశారు. వికాసం గెలవాలా? విధ్వంసం గెలవాలో? ప్రజలు నిర్ణయించుకోవాలని అన్నారు. రేవంత్ రెడ్డి పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని, కాంగ్రెస్‌ను ఓడించకపోతే మరో మూడేళ్లు నరకయాతన అనుభవించాలని హెచ్చరించారు. మాజీ సిఎం కెసిఆర్ పాలనలో వికాసం అని.. కొనియాడారు. రేవంత్ రెడ్డి పాలనలో విధ్వంసం అని కెసిఆర్ అందించిన పథకాలు ఒక్కొక్కటీ రద్దవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి హయాంలో బ్లాక్ మెయిల్ పాలన జరుగుతోందని, పారిశ్రామికవేత్తలను రేవంత్ రెడ్డి ఎలా బ్లాక్ మెయిల్ చేశారో అందరికీ తెలుసు అని హరీశ్ రావు అన్నారు. కళాశాలలు నడపలేకపోతున్నామని.. యాజమాన్యాలు నిరవధిక సమ్మెకు దిగాయని, బకాయిలు విడుదల చేయక.. సమ్మె చేయనీయకుండా కాంగ్రెస్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరవధిక సమ్మెకు దిగిన కళాశాలల్లో విజిలెన్స్ సోదాలు చేస్తున్నారని, ఆరోగ్యశ్రీ బకాయిలు విడుదల చేయకపోతే సమ్మె నోటీసు ఇచ్చారని అన్నారు. సమ్మె నోటీసు ఇస్తే ఆస్పత్రులకు నోటీసులు.. మున్సిపల్, విజిలెన్స్ దాడులు చేస్తున్నారని హరీశ్ రావు మండిపడ్డారు.

# నర్సాపూర్‌లో కోతుల బెడద

# తగ్గించేందుకు కొత్త ప్లాన్

**మెదక్ :** నర్సాపూర్ లో కోతుల బెడద తగ్గించేందుకు కొత్త ప్లాన్ వేసారు. స్థానిక యువత గెరిల్లా గెటప్ తో కోతులను తరుముతున్నారు. వానర మూక కొన్నాళ్లుగా నర్సాపూర్ లో బీభత్సం సృష్టిస్తుంది. ఎంత చేసినా కోతుల బాధ తప్పకపోవడంతో యూ ట్యూబ్ లో చూసి పరిష్కార మార్గం కనుగొన్నారు. గెరిల్లా గెటప్ వేసుకున్న వ్యక్తిని చూసి కోతులు పారిపోతున్నారు.

# అక్కడ అంతిమయాత్ర అతి కష్టం

# వరద నీటిలో శవయాత్ర తప్పనిసరి

**కరీంనగర్ :** జమ్మికుంట మండలం వావిలాలలో అంత్యక్రియలు అతి కష్టంగా మారాయి. దారిలేక పట్టించుకునే వారు కానరక నడుంమంటి వరద నీటిలో శవయాత్ర నిర్వహించే దుస్థితి ఏర్పడింది. వావిలాలకు చెందిన పుర్మ సంపత్ అనారోగ్యంతో మృతి చెందగా అంత్యక్రియలు నిర్వహించడం సాహసమే అయింది. వావిలాలలోని శ్మశానవాటికకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శవయాత్ర వెళ్లే మార్గం మధ్యలో చెరువు మత్తడి పారుతుండటంతో మృతదేహాన్ని మోసేవారితో పాటు కుటుంబీకులు, బంధువులు నానాతంటాలు పడ్డారు. నీటి ఉద్ధృతికి ఎక్కడ కొట్టుకుపోతామోనన్న భయంతో ప్రాణాలలు అరచేత పెట్టుకుని మత్తడి దాటారు. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం కలకలం సృష్టిస్తుంది. మత్తడి వద్ద వంతెన నిర్మించాలని విన్నవిస్తున్నా పట్టించుకునే వారే లేకపోవటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదని స్థానికుల ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్మశానవాటికలో అసౌకర్యాలతో పలు మృతదేహాలను చెరువు కట్ట సమీపం లోనే దహనం చేయాల్సి వస్తుందంటున్నారు. ఇప్పటికైనా స్మశాన వాటికకు సరైన దారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# దొంగతనం చేయడానికి ప్రయత్నించిన గ్యాంగును అరెస్టు చేసిన పాల్వంచ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



**కొత్తగూడెం నవంబర్ 07 మీ వార్త:** గురువారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్ నందు పాల్వంచ సీఐ సతీష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అదే ప్రాంతంలో ఒక ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చిన 09 మంది దుండగులను పట్టుకోవడం జరిగింది. కత్తులు, మాస్కులు, ఇనుప రాడ్లతో రెండు కార్లతో తిరుగుతూ పట్టుబడిన 09 మందిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిన పాల్వంచ పోలీస్ అధికారులు, సిబ్బందిని ఈ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందిచడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో భాద్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేస్తూ,వారి రక్షణ కొరకు పాటుపడే అధికారులు, సిబ్బందికి ఎప్పటికైనా మంచి పేరు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,సీఐ సతీష్, ఎస్సై సుమన్, కానిస్టేబుళ్ళు హుస్సేన్, అబ్బురాములు పాల్గొన్నారు.



# ప్రేమ అంటే సంకెళ్లు కావు.. గాయమైన మనసును..

ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలో నటనకు రష్మిక మందన్నాకు జాతీయ అవార్డు రావాల్సిందే! నిన్నటివరకు ఇది అల్లు అరవింద్ మాట.. కానీ, ఈ సినిమా చూశాక చాలామందిదీ ఇదే మాట! రష్మికకు అవార్డు ఇచ్చి తీరాల్సిందే.. అంత అద్భుతంగా నటించింది అని కొనియాడుతున్నారు. రష్మిక మందన్నా, దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రలో నటించిన మూవీ ది గర్ల్‌ఫ్రెండ్. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ మూవీ నేడు (నవంబర్ 7న) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా రష్మిక సోషల్ మీడియా వేదికగా ఓ లవ్ లెటర్ రాసింది. అమ్మాయిలందరికీ దాన్ని అంకితమిచ్చింది. అందులో ఏముందంటే.. స్త్రీగా ఎదుగుతున్న అమ్మాయిలందరికీ నా ప్రేమలేఖ.. 'నీకేం తెలుసు?' అన్న ప్రశ్న ఎదుర్కొనే ప్రతి అమ్మాయి 'తనకేం కావాలో బాగా తెలుసు' అనే స్థాయికి చేరుకుంటుంది. ఈ జర్నీ చిన్నదేమీ కాదు.

ప్రేమ అంటే బంధీ అవడం కాదు

నువ్వు ఎంతోదూరం వచ్చావ్.. ఇప్పటికైనా నిన్ను నువ్వు ప్రేమించు, నిన్ను చూసి నువ్వు గర్వపడు. ఇలాంటి అమ్మాయిలకు అండగా నిలబడిన అబ్బాయిలు.. మీ ప్రేమ వల్లే తాను ఇంత ధైర్యంగా నిలబడగలిగింది. ప్రేమలో ఎవరూ మాట్లాడని విషయాల గురించి ఈ సినిమా చర్చిస్తుంది. ప్రేమ అంటే హద్దులు గీసుకుని బంధీ అవడం కాదు, స్వేచ్ఛగా జీవించడం.. ఎన్ని గాయాలైనా సరే.. మనసును తేలిక చేసుకుని ధైర్యంగా ముందుకు సాగడం.

మిమ్మల్ని మీరు ప్రేమించండి

నా ప్రాణం పెట్టి ఈ సినిమా చేశాను. ఈ సినిమా మీ మనసును తాకుతుందని, మీ బలాన్ని మీకు గుర్తు చేస్తుందని ఆశిస్తున్నాను. మిమ్మల్ని మీరు ప్రేమిస్తారని అనుకుంటున్నాను. అదే గనక నిజమైతే నా ఆశయం నెరవేరినట్లే! నిశ్శబ్ధాన్ని చీల్చుకుని ధృడసంకల్పంతో ముందడుగు వేసేవారికి.. వారిని వెన్ను తట్టి ప్రోత్సహించే వారికోసమే నా ఈ ప్రేమలేఖ అని ట్వీట్ చేసింది. ఈ లవ్ లెటర్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.




# మలయాళంలో ఎంట్రీ ఇస్తున్న అనుష్క

## 'కథనార్' నుంచి ఫస్ట్ లుక్ విడుదల

టాలీవుడ్ భామ అనుష్క శెట్టి మలయాళం ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్న సంగతి తెలిసిందే. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కథనార్ ఈ సినిమాకు రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాత గోకులం గోపాలన్ నిర్మిస్తున్నాడు. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రం రాబోతుండగా.. ఈ చిత్రంలో జయసూర్య, ప్రభుదేవ, ప్రేమదేశం వినీత్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే నేడు అనుష్క శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రబృందం అనుష్క ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ చిత్రంలో అనుష్కా నీలా అనే పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించింది.




## 'ది ఫ్యామిలీ మ్యాన్-3' యాక్షన్ ట్రైలర్ విడుదల

'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్‌కు చాలామంది అభిమానులు ఉన్నారు. తొలి సిరీస్ 2019లో విడుదల కాగా.. రెండో సీజన్ 2021లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, మూడో సీజన్ నవంబర్ 21న విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్-3 ట్రైలర్ విడుదల చేశారు. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ సిరీస్‌లో మనోజ్ బాజ్‌పాయ్ కీలక పాత్ర పోషించారు. ఆయనకు జోడీగా ప్రియమణి నటించారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగులో కూడా విడుదల కానుంది.

# 'ఓజీ' దర్శకుడితో సచిన్ టెండూల్కర్



పవన్ కళ్యాణ్‌తో ఓజీ తెరకెక్కించి బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు దర్శకుడు సుజిత్. ప్రస్తుతం ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తున్నాడు. అయితే సుజిత్ మాజీ క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌తో కలిసి దిగిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వీరిద్దరూ కలిసి ఒక యాడ్ కోసం పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ యాడ్‌లో సచిన్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. సుజిత్ దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. సినిమాల విషయానికి వస్తే.. సుజిత్ ప్రస్తుతం నానితో ఒక సినిమాను తెరకెక్కించే పనిలో ఉన్నాడు. ఈ చిత్రం బ్లడీ రోమియో అనే టైటిల్‌తో రాబోతున్నట్లు సమాచారం. నాని సరసన పూజా హెగ్డే నటించనున్నట్లు తెలుస్తోంది.



# అన్నా.. హీరోయిన్ సైజ్ తెలీదు, కానీ మాకైతే రౌడీ షర్ట్స్ రెడీగా పెట్టుకో..

చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఎన్నో సినిమాలు, సీరియల్స్ చేసిన రోహన్ చ90'%ం% వెబ్ సిరీస్‌తో ఒక్కసారిగా లైమ్‌లైట్‌లోకి వచ్చాడు. తన టాలెంట్‌కు ఫిదా అయిన దర్శకనిర్మాతలు రోహన్ కోసం మంచి పాత్రలు ఆఫర్ చేస్తున్నారు. అలా వెబ్ సిరీస్‌లు, సినిమాలతో ఫుల్ బిజీ అయ్యాడు రోహన్ రాయ్. అతడు కీలక పాత్రలో నటించిన తాజా చిత్రం ద గ్రేట్ ప్రీవెడ్డింగ్ షో. తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నటించిన ఈ మూవీ నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కథపై నమ్మకంతో ఒకరోజు ముందుగానే ప్రీమియర్స్ వేశారు. సినిమా చూసినవాళ్లంతా కూడా బాగుందని పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ ఇచ్చారు. దీంతో మూవీ హిట్టు కొట్టేసినట్లేనని చిత్రయూనిట్ ఫిక్సయిపోయింది. ఈ క్రమంలో నటుడు రోహన్ కల్ట్ బొమ్మ ఇచ్చామని తొడ కొట్టి మరీ చెప్పాడు. విజయ్ దేవరకొండ అన్నా.. నా సైజ్ ఎస్.. హీరోయిన్ సైజ్ తెలీదు. మా మొత్తం టీమ్‌కు రౌడీ షర్ట్స్ రెడీగా పెట్టుకో.. మేమందరం నీ దగ్గరికి వస్తున్నాం అని స్పీచ్ ఇచ్చాడు.

నీ అభిమానిని: విజయ్ దేవరకొండ

ఇది హీరో విజయ్ దేవరకొండ కంటపడింది. రోహన్.. నీకేది కావాలంటే అది తీసుకో.. చ90'%ం%: ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ సిరీస్ చూసినప్పటి నుంచి నీకు అభిమానిగా మారిపోయాను. త్వరలోనే కలుద్దాం. ప్రీవెడ్డింగ్ షో మూవీ సక్సెస్ అయినందుకు టీమ్ మొత్తాన్ని అభినందిస్తున్నా అంటూ ట్వీట్ చేశాడు. ఇటీవల తెలుగు యూట్యూబర్ మౌళి హీరోగా నటించిన లిటిల్ హార్ట్స్ కూడా ఘన విజయం సాధించింది. ఆ సమయంలో హీరో విజయ్.. వారిని అభినందిస్తూ రౌడీ షర్ట్స్ బహుమతిగా ఇచ్చాడు.